ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 07.05.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్తాన్ అందిస్తున్న ప్రోత్సాహానికి, ఆపరేషన్ సింధూర్ తో భారత్ తగిన సమాధానం ఇచ్చిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ రోజు పేర్కొంది.

2. కొత్త కార్మిక నిబంధనల పరిధిలో 40 ఏళ్లు పైబడిన కార్మికుల కోసం దేశవ్యాప్త వార్షిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా ఈ రోజు ప్రారంభించారు.

3. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల సందర్భంగా, ఎన్నికల సంఘం 1400 కోట్ల రూపాయలకు పైగా విలువైన అక్రమ ప్రలోభాలను స్వాధీనం చేసుకుంది.

4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ జట్లు తలపడుతాయి.

--------------------------------

**Rev MEA BRIEFING**

సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్తాన్ అందిస్తున్న ప్రోత్సాహానికి, ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత్ తగిన సమాధానం ఇచ్చిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ రోజు పేర్కొంది. న్యూఢిల్లీలో మీడియాతో ఆ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, మాట్లాడుతూ, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ చాలా కాలంగా తన రాజ్య విధానంలో ఒక సాధనంగా వాడుకుంటోందని చెప్పారు. ఉగ్రవాదం నుండి తనను తాను రక్షించుకునే పూర్తి హక్కు భారత్‌కు ఉందని, ఉగ్రవాదానికి

వ్యతిరేకంగా జరుగుతున్న ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు.

**S/B – RANADHEER JAISWAL**

అక్రమ బంగ్లాదేశీయులను  వారి దేశానికి తిప్పి పంపించడం పై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బంగ్లాదేశ్‌లో రెండు వేల 860కి పైగా జాతీయత ధృవీకరణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని జైస్వాల్ తెలిపారు.  కెనడాలోని ఖలిస్తానీ గ్రూపుల గురించి మాట్లాడుతూ, తీవ్రవాద  వేర్పాటువాద శక్తులు కెనడా భూభాగాన్ని సురక్షిత స్వర్గధామంగా ఉపయోగించుకోవడంపై భారత్ తన ఆందోళనలను నిలకడగా వ్యక్తం చేస్తూనే ఉందని ప్రతినిధి తెలిపారు.

**NSD**

--------------------------------

**NEW PM OP-SINDOOR**

ఉగ్రవాదాన్ని ఓడించి, దానికి ఆజ్యం పోసే వ్యవస్థను నిర్మూలించాలనే తన సంకల్పంలో భారత్ దృఢంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఆపరేషన్ సమయంలో భారత సాయుధ దళాలు సాటిలేని ధైర్యం, కచ్చితత్వం  సంకల్పాన్ని ప్రదర్శించాయని ఆపరేషన్ సింధూర్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా  సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్ట్‌లో, మోదీ పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**PREZ- OP SINDOOR**

ఉగ్రవాదానికి, దేశ సార్వభౌమత్వానికి, పౌరుల భద్రతకు ముప్పు కలిగించే  శక్తులకు వ్యతిరేకంగా భారత్ అచంచలమైన సంకల్పానికి 'ఆపరేషన్ సింధూర్' ఒక నిర్వచనాత్మక నిదర్శనమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. ఈ మిషన్ సాధించిన అసాధారణ విజయం మన సాయుధ దళాల అసమాన ధైర్యసాహసాలను, సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని 'ఆపరేషన్ సింధూర్' ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఒక  సామాజిక మాధ్యమం పోస్ట్‌లో ఆమె అన్నారు.

**NSD**

------------------------

**VP- OP SINDOOR**

భారత శాంతి, ఐక్యత, సార్వభౌమత్వాన్ని భంగపరచడానికి ప్రయత్నించిన ఉగ్రవాద శక్తులకు, ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే దేశాలకు భారత్ గట్టిగా ప్రతిస్పందించిన కీలక ఘట్టంగా ఆపరేషన్ సింధూర్‌ను ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అభివర్ణించారు. మన సాయుధ దళాల అచంచలమైన ధైర్యసాహసాల వల్లే ఉగ్రవాద నెట్‌వర్క్‌ల లక్ష్యంగా సమర్థవంతంగా నిర్మూలమైందని ఉపరాష్ట్రపతి ఒక ఆపరేషన్ సింధూర్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా, సామాజిక మాధ్యమం పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

------------------------

**REV.-PROFILE-PIC--OP-SINDOOR**

ఇదిలా ఉండగా,'ఆపరేషన్ సింధూర్' నేటికి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, భారత సాయుధ దళాల శౌర్యానికి గౌరవ సూచకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సామాజిక మాధ్యమం ప్రొఫైల్ చిత్రాన్ని మార్చుకున్నారు. మన దళాల పట్ల, అలాగే 'ఆపరేషన్ సింధూర్'లో వారు సాధించిన విజయం పట్ల గౌరవానికి చిహ్నంగా దేశ ప్రజలందరూ తమ సామాజిక మాధ్యమ ఖాతాలలోని ప్రొఫైల్ చిత్రాలను మార్చుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

------------------------

**JAIPUR-SINDOOR-CONFERENCE**

ఆపరేషన్ సింధూర్ తన లక్ష్యాలను విజయవంతంగా సాధించిందని, సైన్యం, నౌకాదళం, వైమానిక దళాల మధ్య అసాధారణమైన సమన్వయ ప్రదర్శన జరిగిందని, భారత సాయుధ దళాలు ఈ రోజు తెలిపాయి. ఆపరేషన్ సింధూర్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జైపూర్‌లో జరిగిన సంయుక్త కమాండర్ల సమావేశం సందర్భంగా ఒక సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదంపై భారత్ పోరాటం పూర్తి సంకల్పంతో కొనసాగుతుందని అన్నారు.

ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత ఇకపై కేవలం నినాదం మాత్రమే కాదని ఆపరేషన్ సింధూర్ నిరూపించిందని ఆయన పేర్కొన్నారు.

**S/B – RAJIV**

**NSD**

--------------------------------

**MANDAVIYA---HEALTH-CHECK-UP**

కొత్త కార్మిక నిబంధనల పరిధిలో 40 ఏళ్లు  అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న కార్మికుల కోసం దేశవ్యాప్త వార్షిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని కార్మిక  ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా ఈ రోజు ప్రారంభించారు. న్యూఢిల్లీలోని కార్మికుల రాష్ట్ర భీమా సంస్థ వైద్య కళాశాల  ఆసుపత్రిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా దేశ కార్మిక శక్తి, యువ శక్తి పట్ల గౌరవం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు.

**S/B – MANSUKH MANDAVIYA**

**NSD**

--------------------------------

**పీఎం టూర్ సమీక్ష**

ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా పీఎంఓ అధికారి, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ మెహతా ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట ఎయిర్ పోర్టు, హెచ్ఐసీసీ తదితర ప్రదేశాలను పరిశీలించారు. పటిష్ట పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, మళ్లింపు, వైద్య సదుపాయాలు, వివిధ శాఖ సమన్వయం తదితర అంశాలపై అధికారులకు మెహతా సూచనలు చేశారు.

**DESK**

---------------------------

**EC - SEIZED**

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల సందర్భంగా, ఎన్నికల సంఘం  1400 కోట్ల రూపాయలకు పైగా విలువైన అక్రమ ప్రలోభాలను స్వాధీనం చేసుకుంది. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 2021 ఎన్నికలతో

పోలిస్తే ఈ స్వాధీనాలు 40 శాతానికి పైగా పెరిగాయి. స్వాధీనాలలో పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా సుమారు 69 శాతం పెరుగుదల కనిపించగా, తమిళనాడులో 48 శాతానికి పైగా పెరుగుదల నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది.

**NSD**

--------------------------------

**IPL-CRICKET**

క్రికెట్: ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా లక్నోలోని భారత్ రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియంలో ఈరోజు లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుజట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

--------------------------------

**DAY IMD WEATHER**

వాతావరణం: రాబోయే రెండు రోజుల్లో కేరళ, మాహే, దక్షిణ అంతర్గత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి కారైకల్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రేపటి వరకు ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవాలలో ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు మధ్య మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మరాఠ్వాడ, అండమాన్ నికోబార్ దీవులు, దేశంలోని ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటాయని పేర్కొంది. ఈరోజు ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో ఉరుములతో కూడిన మెరుపులు కురుస్తాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది. రేపటికి కొంకణ్ గోవాలో కూడా వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని IMD తెలిపింది.

**NSD**

--------------------------------

**REV.-BIHAR-SWEARING-IN**

బీహార్‌లో, ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి తన మంత్రివర్గాన్ని ఈ రోజు విస్తరించారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో వైభవంగా జరిగిన కార్యక్రమంలో, గవర్నర్ పదవి విరమణ

పొందిన లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, కొత్తగా ఎంపికైన ముప్పై రెండు మంది మంత్రులతో పదవీ గోప్యతా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ మంత్రివర్గంలో ఇప్పుడు బీజేపీ నుండి పదిహేను మంది, JD(U) నుండి పదమూడు మంది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నుండి ఇద్దరు, హిందుస్తానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా నుండి ఒక్కొక్కరు చొప్పున మంత్రులు ఉన్నారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులలో గత నెలలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లిన JD(U) అధ్యక్షుడు నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ కూడా ఉన్నారు.

**NSD**

**------------------------**

**TN GOVERNOR PRESS RELEASE**

తమిళనాడులో నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభన మధ్య, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ఈరోజు టీవీకే అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్‌ను లోక్‌భవన్‌కు ఆహ్వానించారు. ఈ సమావేశంలో, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి శాసనసభలో అవసరమైన మెజారిటీ మద్దతు ఇంకా లభించలేదని గవర్నర్ వివరించినట్లు తమిళనాడు లోక్‌భవన్ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపింది.

**NSD**

**------------------------**

**EVE PA MURDER CASE**

పశ్చిమబెంగాల్లో బీజేపీ నాయకుడు సువేందు అధికారికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి హత్య కేసుకు సంబంధించి, సిలిగురిలోని శివ మందిర్ నివాసి విలియం జోసెఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నిన్న రాత్రి కోల్‌కతాలోని మధ్యమ్‌గ్రామ్‌లో బీజేపీ నాయకుడి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్‌ను హత్య చేసిన దుండగులు, అతని కారు నంబర్ ప్లేట్‌ను ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు మూడు గంటల విచారణ అనంతరం, తదుపరి విచారణకు సహకరించి, సహాయపడతానన్న హామీతో పోలీసులు అతడిని విడుదల చేశారు.

**NSD**

------------------------

**Rev MEA BRIEFING**

India today said it gave a befitting reply to Pakistan during Operation Sindoor for its sponsorship of cross-border terrorism. Briefing media in New Delhi, External Affairs Ministry spokesperson Randhir Jaiswal stressed that cross-border terrorism has long been used by Pakistan as an instrument of state policy. He said that India have every right to defend itself against terrorism and will continue to work to strengthen the global fight against terrorism.

**BYTE- RANDHIR JAISWAL**

Responding to a query on repatriation of illegal Bangladeshis, Mr Jaiswal said that more than two thousand 860 cases of nationality verification are pending with Bangladesh. He said that any foreign national staying illegally in the country must be repatriated as per country's laws, procedures, and established bilateral mechanisms and arrangements.

**BYTE-RANDHIR JAISWAL**

On Khalistani Groups in Canada, the spokesperson said that India has consistently spoken out about concerns regarding the use of Canadian territory as a safe haven by extremist and separatist elements. Mr Jaiswal said that India has repeatedly urged the Canadian Government to take effective action against anti-India extremist elements operating from its soil. He said this includes addressing the issue of glorification of violence, threats against Indian leaders and diplomats, vandalism of places of worship, and attempts to promote secessionism through so-called "referendums."

**BYTE-RANDHIR JAISWAL**

Replying to a query on Canadian Security Intelligence Service, CSIS accusing India of foreign interference in Canada, Mr Jaiswal said India categorically rejects such baseless imputations. He stated that India's position on this particular issue has been clear and consistent, and India is a democracy that adheres to international norms and respects the

sovereignty of other nations. He added that it is not New Delhi's policy to interfere in the issues of other countries. He expressed belief that any concerns of this nature should be addressed through established mechanisms rather than through politicised or public narratives.

**(S/B RANDHIR JAISWAL)**

Replying to another query, the spokesperson said Indus Waters Treaty is consistent and the Treaty remains in abeyance in reponse to Pakistan's continued sponsorship of cross border terrorism. He said Pakistan must credibly and irrevocably abjure its support for cross border terrorism. On Teesta project, the spokesperson said India and Bangladesh share 54 rivers. He said both nations have structured bilateral mechanisms to discuss all water-related issues, and these mechanisms continue to meet at regular intervals.

**IPL-CRICKET**

In IPL Cricket, Lucknow Super Giants will face Royal Challengers Bengaluru today at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium, Lucknow. The match will start at 7.30 pm.

**EVE PA MURDER CASE**

Police took into custody and investigated William Joseph, a resident of Shiv Mandir, Siliguri, in connection with the murder case of BJP leader Suvendu Adhikari’s close aide. His car’s number plate was allegedly used by the assailants who killed Chandranath Rath, the BJP leader’s PA, at Madhyamgram in Kolkata last night. After an almost three-hour investigation, police released him with the assurance that he would cooperate and help in further investigation. As per Joseph, he had advertised online to sell his car, and probably the killers must have misused his car’s registration number. Although DGP Sidhnath Gupta, while talking to the media, confirmed that the assailants had used a fake car number plate. Further investigation by the SIT is going on.

**EC - SEIZED**

The Election Commission has seized over one thousand four hundred crore rupees worth of illicit inducements from the recently concluded assembly election in four States and one Union Territory, and bye-elections. The seizures have increased over 40 per cent as compared to 2021 Elections in these States and UT. The Commission said that West Bengal saw the highest increase in seizures of around 69 per cent, and Tamil Nadu saw an increase in seizures of over 48 per cent.

**TN GOVERNOR PRESS RELEASE**

In Tamil Nadu's amid political stalemate, the parleys continue to form the new Government. In this regard, Governor Rajendra Vishwanath Arlekar invited the TVK President C. Joseph Vijay to Lok Bhavan today. It was informed in the press release from the Lok Bhawan that during the meeting, the Governor explained that the requisite majority support in the Tamil Nadu Legislative Assembly, which is essential for forming the Government, has not been established.

**REV.-BIHAR-SWEARING-IN**

In Bihar, the cabinet led by Chief Minister Samrat Chaudhary was expanded today. In a grand ceremony held at Gandhi Maidan in Patna, Governor Lt. Gen. (Retd.) Syed Ata Hasnain administered the oath of office and secrecy to thirty-two appointed ministers. The cabinet now comprises fifteen ministers from the BJP quota, thirteen from the JD(U), two from the Lok Janshakti Party (Ram Vilas), and one each from the Hindustani Awam Morcha and the Rashtriya Lok Morcha. The ministers took their oaths first in groups of five, and subsequently in groups of six. Prominent inductees included Nishant Kumar, the son of JD(U) president Nitish Kumar, who stepped down as chief minister last month to enter the Rajya Sabha. Vijay Kumar Chaudhary and Bijendra Prasad Yadav had taken oath in April along with Samrat Choudhary and were designated as deputy chief ministers. Prime Minister Narendra Modi, along with Union Ministers Rajnath Singh, Amit Shah, and J.P. Nadda-among several other members of the Union Cabinet-were present at the oath-taking ceremony. BJP National President Nitin Naveen and JD(U) National President Nitish Kumar, along with several other senior leaders of the NDA, were present on the main dais.

**MANDAVIYA---HEALTH-CHECK-UP**

Labour and Employment Minister Dr Mansukh Mandaviya launched a nationwide Annual Health Check-Up initiative for Workers aged 40 years and above under the new Labour Codes today. Launching the initiative at the Employees' State Insurance Corporation, or ESIC, Medical College and Hospital in New Delhi today, the Minister said respect for the country's workforce and youth power has increased significantly over the last 12 years under the leadership of Prime Minister Narendra Modi. He said the government has been making continuous efforts to create employment opportunities, and as a result, the unemployment rate has declined to around 3.2 per cent.

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, South Interior Karnataka,Tamil Nadu, Puducherry and Karaikal during the next two days. The Met department said that thunderstorms accompanied by lightning and gusty winds are expected over Uttar Pradesh, Andhra Pradesh, Bihar, Chhattisgarh and Goa till tomorrow. Similar conditions will also prevail over Madhya Maharashtra, Madhya Pradesh, Marathwada, Andaman and Nicobar Islands and North eastern states of the country tomorrow. The weather agency has predicted thunderstorms accompanied by lightning at places over Delhi, Haryana, Punjab, Chandigarh, Uttarakhand, Jharkhand, Odisha, Telangana and Rajasthan today. IMD said that hot and humid weather conditions are also expected over Konkan and Goa till tomorrow.

**VP- OP SINDOOR**

Vice President C.P Radhakrishnan has termed Operation Sindoor as a defining moment when India responded firmly to terror forces and terror-sponsoring states attempting to disturb the peace, unity, and sovereignty of Bharat. Marking one year of operation sindoor, the Vice President in a social media post said the unwavering courage and valour of our Armed Forces ensured that terror networks were effectively targeted and dismantled. He said the sacrifice and commitment of the armed forces

remain a source of pride for every citizen. Vice President Radhakrishnan said that India will never forget the cowardly terror attack in Pahalgam and with zero tolerance towards terrorism, remains steadfast in its resolve to combat terrorism and terror sponsorship in every form.

**PREZ- OP SINDOOR**

President Droupadi Mumru has called Operation Sindoor as a defining testament to India's unwavering resolve against terrorism and all forces that threaten our sovereignty and the safety of citizens. In a social media post on the completion of one year of Operation Sindoor, she said that the extraordinary success of this mission reflects the unmatched courage and determination of our Armed Forces. The President said, the brutal attack at Pahalgam was met with befitting and exemplary precision. She reiterated that those who seek to threaten Bharat must know that our nation stands vigilant, united and prepared to respond with strength. President Murmu said, today, the nation salutes the indomitable bravery, sacrifice and professionalism of our soldiers.

**NEW PM OP-SINDOOR**

Prime Minister Narendra Modi has said that the country remains steadfast in its resolve to defeat terrorism and dismantle its enabling ecosystem. In a social media post on the completion of one year of Operation Sindoor, Mr Modi said that the Indian Armed Forces had displayed unparalleled courage, precision and resolve during the operation. He said the forces gave a fitting response to those who dared to attack innocent Indians at Pahalgam. Mr Modi also added that the entire nation salutes the armed forces for their valour. The Prime Minister said Operation Sindoor reflected India's firm response against terrorism and its unwavering commitment to safeguarding national security. He noted that the operation also highlighted the professionalism, preparedness and coordinated strength of the armed forces. Mr Modi added that the operation showcased the growing jointness among the forces and underlined the strength that India's pursuit of self-reliance in the defence sector has brought to national security. In his Sanskrit Subhashitam, the Prime Minister also said that the extraordinary victory achieved by India in Operation Sindoor is an inspiring example of the remarkable valour and patriotism of the brave soldiers of the country.

**REV.-PROFILE-PIC--OP-SINDOOR.**

As Operation Sindoor completes one Year today, Prime Minister Narendra Modi has changed his display picture on social media to honour the valour of the Indian Armed Forces. He has also urged countrymen to change display pictures on all social media handles as a mark of respect to our forces and their success during Operation Sindoor. Along with the Prime Minister, his cabinet colleagues have also changed their display pictures across all social media handles. The picture has a black background with the words Operation Sindoor and the national flag on top of it.

**JAIPUR-SINDOOR-CONFERENCE.**

The Indian Armed Forces today said, Operation Sindoor successfully achieved its objectives and demonstrated exceptional coordination among the Army, Navy, and Air Force. A joint press conference was organised on the sidelines of the Combined Commanders' Conference in Jaipur to mark the first anniversary of the operation. Addressing the media, Lieutenant General Rajiv Ghai said India's fight against terrorism continues with full determination. He stated that Operation Sindoor proved that the vision of an Aatmanirbhar Bharat is no longer just a slogan. Lieutenant General Ghai informed that more than sixty-five per cent of India's defence equipment is now manufactured indigenously, reflecting a major push towards self-reliance in the defence sector.